# కెరటం నా ఆదర్శం

బులుసు-జీ-ప్రకాష్




**"ఒసేయ్ ఇంద్రాణీ! ఎక్కడ ఛస్తున్నావే? నేనెప్పుడు ఆఫీసు నుంచి వచ్చినా గుమ్మం దగ్గర నించుని, చిరునవ్వుతో స్వాగతం చెప్పి పతిదేవునికి సపర్యలు చేయడం అదీ ఏంలేదా?" గద్దించేడు సీరపాణి.**

"వస్తున్నానండీ! పిల్లలిప్పుడే స్కూలు నుంచి వచ్చేరు మరి. స్కూలు డ్రస్సు మార్పించి, ఆడుకోడానికి పంపించేను. వంటింట్లోకి వెళ్లబోతూంటే, మీరు వచ్చేరు. ఇందండి, ముందు మంచినీళ్లు తాగండి" అంటూ భర్త బూట్లు విప్పుతూంది ఇంద్రాణి.

"నీలాంటి చదువులేని మొద్దుకి మెళ్లో తాడు కట్టించి, నాకు ఉరితాడు బిగించేడు మానాన్న! బియ్యేలు, ఎమ్మేలు పాసయి, ఉద్యోగాలు చేస్తున్న ఆడవాళ్లను చూస్తే ఎంత ముచ్చటేస్తోందో? వాళ్ల భర్తలు సాయంకాలం వేళ తమ భార్యలు పనిచేస్తున్న ఆఫీసుల కొచ్చి స్కూటర్ల మీద తీసుకెళుతూంటే చూడ్డానికెంత ఇదిగా వుంటుందో! నాకా అదృష్టం లేదు" విసుక్కున్నాడు సీరపాణి.

"ఇప్పుడు నేనేమీ చదూకోనన్నానుటండీ? పిల్లలు బడికి వెళ్లేక, మీరు ఆఫీసుకెళ్లేక, నేనూ కోచింగుకి వెళతాను. కరెస్పాండెన్స్ కోర్సు ద్వారా డిగ్రీ చేస్తాను. బియ్యే ఎంట్రెన్స్‌కి కట్టడానికి కావలసిన ఫారాలు తేరాదుటండీ?" అంది నెమ్మదిగా ఇంద్రాణి.

"సరే ఏదో అఘోరిద్దుగానిలే! ముందు కాఫీ పట్రా!

ఇంద్రాణి కాఫీ పట్టుకొచ్చింది. కాఫీ సేవించేక సీరపాణి శాంతించేడు.

సీరపాణి దేహంలో అర్ధభాగాన్ని ఆరేళ్ల కిందట ఆక్రమించింది ఇంద్రాణి. పల్లెటూరి పిల్ల. తల్లి చాటు బిడ్డ. పదో క్లాస్‌తో చదువుకి ఫుల్‌స్టాప్ పెట్టేసింది. వాళ్ల గ్రామానికి దగ్గర్లో జూనియర్ కాలేజీ లేకపోవడం వల్ల ఇంటర్ చదూకుందికి అవకాశం లేకపోయింది. రోజూ నాలుగైదు మైళ్లు నడిచి పొరుగూరులో వున్న జూనియర్ కాలేజీకి ఆడపిల్లని పంపడం శ్రేయస్కరం కాదని, వాళ్ల అమ్మా నాన్నా చదువు మాన్పించేసి సీరపాణితో పాణిగ్రహణం చేయించేసేరు. ఇంద్రాణి గొప్ప అందకత్తెగా అయినా, ఆమె కాస్మెటిక్స్ వాడుతూ స్టైల్‌గా వుండక పోవడం భర్త దృష్టిలో ఒక మైనస్ పాయింటు! అతను బ్లూలాగూన్ వంటి ఇంగ్లీష్ పిక్చర్స్ చూసి, ఆ హీరోయిన్ లోని సొబగుల్ని చూసి, అవే తల్చుకుంటూ యాంత్రికంగా ఇంద్రాణితో సంసారం చేస్తున్నాడు తప్ప - మరేమీ కాదు.

కరెస్పాండెన్స్ కోర్సు ద్వారా బి.ఏ. ఎన్‌ట్రెన్స్ పాసయింది ఇంద్రాణి. తరవాత మూడేళ్ల డిగ్రీ కోర్సుని చక చకా పట్టుదలతో పూర్తి చేసింది. డిగ్రీ పూర్తయ్యేక బ్యాంక్ ప్రొబేషనరీ ఆఫీసర్ పోస్టుకి కాంపిటీటివ్ ఎక్జామ్స్ రాసింది. లక్కీగా ట్రెయినీ ప్రొబేషనరీ ఆఫీసర్‌గా సెలెక్టు కూడా అయిపోయింది. కాలచక్రం బ్రేకుల్లేకుండా ఎంత తొందరగా పరుగులు పెడుతూందో అనడానికి ఇంద్రాణి పరుగులే నిదర్శనం! ఆమె ఒక పీటీ ఉష! ఒక షైనీ విల్సన్!

ఇంద్రాణి మొదటి జీతం ఇచ్చేయమని ఒత్తిడి తెచ్చేడు సీరపాణి.

"ఏమండీ! నా మొదటి జీతంతో మా అమ్మకీ నాన్నకీ బట్టలు కొంటానండీ!" అడిగింది భర్తని.

"పిచ్చి పిచ్చి వేషాలెయ్యకు! ఆనాడు తక్కువ కట్నంతో నిన్ను పెళ్లి చేసుకున్నాను. మీ నాన్న నాకు బోల్డు బాకీ వున్నాడు. తిరిగీ వాళ్లకే పెట్టేస్తావా? నీకు ఎన్‌ట్రెన్స్ గైడ్స్ కొనడానికి, బియ్యే పుస్తకాలు కొనడానికి, బిఎస్ఆర్‌బి కోచింగుకి పంపడానికి అయిన డబ్బెంతో తెలుసా? పదివేలు పై చిలుకు! ముందా డబ్బు కక్కు" హెచ్చరించేడు సీరపాణి.

పాపం! ఇంద్రాణి కిక్కురు మనలేకపోయింది. 'భర్త ప్రోత్సాహం, ఆర్థిక సహకారం లేకపోతే తాను ఈనాడు ఈ స్థితికి రాగలిగేదా? ఆ విషయంలో జన్మ జన్మాలకి ఆయనకు ఋణపడి వుండవలసిందే!

భర్త తన చేతిలోంచి ఎప్పుడు డబ్బు లాక్కున్నాడో తనకు తెలియనే తెలియదు!

ఇంద్రాణికి గొప్ప కోపం వచ్చింది. పతిదేవుడు క్షేమంగా వుంటేనే తన క్షేమమని, ఇయన పచ్చగా వుంటేనే తన పచ్చదనమని తనచేత మంగళగౌరీ వ్రతాలు, శ్రావణ శుక్రవారాల నోములు చేయించిన అమ్మ బామ్మలు గుర్తుకొచ్చేరు. భర్తను ఎదిరించలేకపోయింది. ఒకవేళ తను ఎదిరిస్తే, భర్త మానసికంగా క్రుంగిపోయి, అతనికేదైనా విపత్తు సంభవిస్తే, తన బొట్టే కదా చెరిగిపోయేది? ఎవరి పనిమీద వారు బయలుదేరినప్పుడు, ఒక వితంతువు ఎదురైతే - ఇహ ఆనాడు తాము తలుచుకున్న పని అవదని, ఆ వితంతువుకి ఎన్ని శాపనార్థాలు పెడతారో? ఎవరు? కేవలం పురుషులా? కాదు. సాటి స్త్రీలే! ఆడదానికి ఆడదే శత్రువు కదా!

కౌంటీమేయో అనే ప్రాంతాన్ని కేప్టెన్ 'బాయ్‌కాట్' అనే ఐర్లాండు దేశపు రాజాధికారి పరిపాలించేవాడు. అతని దురాగతాలు సహించలేక ఇరుగుపొరుగువారు అతన్ని వెలివేసేరు. ఇది 1880 డిశంబరులో జరిగింది. ఆ బహిష్కరించబడిన అధికారి పేరు బాయ్ కాట్ అవడం వల్ల అతని పేరు మీదే ఈనాడు స్కూళ్లు కాలేజీలు 'బాయ్ కాట్' చేయడం అనే మాట వాడుకలోకి వచ్చింది.

అలాగే ఇంద్రాణిని తోటి స్త్రీలు బాయ్‌కాట్ చేస్తే చాలా బాధపడాలి. తను పల్లెటూరి పిల్ల కావడంవల్ల అనేక బలహీన వర్గాలవారు ఇటువంటి బహిష్కరణలకు గురికావడం గమనించింది. అయితే పట్టణాల్లో పరిస్థితి వేరని తనకింకా సంపూర్ణ అవగాహన కాలేదు.

భార్య అలుసు కనిపెట్టేడు సీరపాణి. ఆమె జీతంతో ఇల్లు గడిచిపోతూంది. తన జీతంతో తను షోకులు చెలాయిస్తున్నాడు.ఇంద్రాణి ఎన్నడూ ఒక మంచి చీర కొనుక్కోలేదు. అప్పుడప్పుడు పుట్టింటి వారు పెట్టిన నేత చీరలే కట్టుకుంటూంది. భర్త తనకెప్పుడు చీరలు కొనవలసివచ్చినా, పర్వదినాల్లో ఇరవై శాతం రిబేట్లలో కొన్నవే!

తానొక బ్యాంకు ఆఫీసరు అయివుండి ఎప్పుడూ నేత చీరలేనా? తోటి మహిళా ఉద్యోగులు తన నెంత చులకనగా చూస్తున్నారు.?

"ఏం ఇంద్రాణీ! నువ్వెప్పుడు కట్టినా నేత బట్టలేనా? పోలిస్టర్, జార్జెట్, శాటిన్, షిఫాన్ ఎన్ని రకాల చీరలొస్తున్నాయో గమనించేవా?" అంది ఒక సహోద్యోగిని.

"గమనించకేం? గమనిస్తూంది లేవే! కాపోతే స్వదేశీ వస్త్రాలనే వినియోగించి, విదేశీ వస్త్రాలను బహిష్కరించాలనే మహాత్మా గాంధీ సిద్ధాంతాన్ని బలపరుద్దామని - నేత చీరలు కట్టుకుంటూంది" అంది ఇంకొకామె.

ఇంద్రాణి ఈ దెప్పి పొడుపులు సహించలేక పోయింది.

"నిజమేనర్రా! నేనూ కొత్త కొత్త మోడల్స్‌లో వస్తున్న చీరల్ని కొనుక్కుందామనే అనుకున్నాను. కానీ ఏం లాభం? ఆ మాట మా ఆయన్తో అనగానే భగ్గుమని మండిపోయి జుట్టు పట్టుకుని ఈడ్చి ఈడ్చి తన్నేరు. నేనేమో పల్లెటూరి వాతావరణంలో పెరిగినదాన్ని. ఆయన్ని ఎదిరించ లేకపోయేను" అని తన నిస్సహాయతను ప్రకటించింది ఇంద్రాణి.


"అయితే మేం చెప్పినట్టు చెయ్యి. మొదట్లో మాకూ ఇలాంటి చేదు అనుభవాలే ఎదురయేయి. మేమొక ఉత్తరం తయారు చేస్తాం. నీ స్వహస్తాలతో ఆ ఉత్తరం రాసి, ఇంట్లో విడిచి పెట్టేసి ఆఫీసుకొచ్చేయ్. తరువాత దాని పర్యవసానం ఎలా వుంటుందో నీకే తెలుస్తుంది. నువ్వో రాణీ రుద్రమ్మవి కావాలి. ఝాన్సీ లక్ష్మివి కావాలి. జోన్ ఆఫ్ ఆర్క్ వి కావాలి. అప్పటికీ ఆయన లొంగకపోయేడా, నువ్వు వేరే ఇంట్లో ఉందువుగాని నువ్విప్పుడు సర్వతంత్ర స్వతంత్రవి!" అని ధైర్యం చెప్పేరు.

తమ సహోద్యోగినులు చెప్పినట్టే స్వహస్తాల్లో ఓ ఉత్తరం రాసి, వాళ్లాయన టేబుల్ మీద పడేసి, మాయమైపోయింది ఇంద్రాణి.

సీరపాణి ఉత్తరం చదివేడు.

"ఏమయ్యా మొగుడా! శ్రీవారూ అనో పతిదేవా అనో సంబోధించవలసిందిపోయి, ఏమయ్యా మొగుడా అని సంబోధిస్తున్న ఈ తలబిరుసు అబల ఎవరా అని ఆశ్చర్యపోతున్నావా?

"నీతో పెళ్లైన కొత్తలో మొదటి శ్రావణ మంగళవారం నాడు మంగళగౌరి వ్రతం చేయించింది మా అమ్మ. ఎందుకు? నా గళం చుట్టూ నువ్వు కట్టిన మం 'గళ' సూత్రం తెగిపోకూడదని, నా కొకవేళ చావు అంటూవస్తే, పుణ్యస్త్రీ గానే చావాలని అర్థం వచ్చే వ్రతం చేయించింది మా అమ్మ. తరతరాలుగా నరనరాల్లోనూ జీర్ణించుకుపోయిన ఈ వ్రతాలు ఒక వివాహిత వనిత పాతివ్రత్యం నిలుపుకుందికి -ట! అదే వ్రతం పురుషులకు ఎందుకు లేదు? వాళ్లెందుకు వ్రతం పూనడం లేదు?



# పాటల "మల్లికా" దామం



"తందనానా ఆహి
తందనానా భళా
తందనానా పురే
తందనానా...."

"అదిగో అల్లదిగో శ్రీహరివాసము
పదివేల శేషుల పడగలమయము"

శ్రీ అన్నమాచార్యుల కీర్తనలలో బహుశా ఇంతగా ప్రచారం పొంది ఆ బాలగోపాలం నాలుకల మీద కదలాడినవి వేళ్ల మీద లెక్క పెట్టదగి వుంటాయేమో!

ఈ రెండు కీర్తనలను స్వరపరిచి, ఖంగున మోగే తమ కంఠమెత్తి పరవశంతో పాడే రేడియో మల్లిక్ ఏప్రిల్ 27న విజయవాడలో తమ 76వ ఏట పరమపదించారు.

కందుల మల్లికార్జున రావు అనే మచిలీపట్నం అబ్బాయి ఏ సుముహూర్తంలో మద్రాసు ఆకాశవాణి కేంద్రంలో గాయకుడుగా చేరాడో గాని..... 1940 ల దశకంనుంచి అర్ధ శతాబ్ది పైగా గాయకుడుగానే కాక స్వరకర్తగా, రేడియో నటుడుగా, ఆంధ్రదేశం అంతటా కీర్తి గడించారు. మల్లిక్ పేరు చెపితే గుర్తువచ్చే మంచి పాటల్లో, ఈమని శంకరశాస్త్రి గారు స్వర పరిచిన కృష్ణశాస్త్రిగారి పాట: "ఒదిగిన మనసున పొదిగిన భావము" అనేది కూడా ఒకటి. (ఈ పాటను శ్రీమతి సరళతో కాబోలు కలిసి పాడారు).

శ్రీ మల్లిక్ కంఠస్వరంలో నిండుదనం, గమకంలో విసురు, స్థాయి, ప్రత్యేకించి చెప్పదగినవి. ఆయన 'ఒక యంత్రం' లాగ అసంఖ్యాకంగా పాటలకు స్వరాలు కూర్చాలంటే అతిశయోక్తి కాదు. పాట పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే కృష్ణశాస్త్రి, బసవరాజు, నండూరి, రజని, బాపిరాజు, వింజమూరి, ఇంద్రగంటి, కందుకూరి రామభద్రరావు వంటి ప్రసిద్ధ కవుల పాటలెన్నింటినో స్వరపరిచి పాడారు, పాడించారు. అలాగే సంగీత రూపకాలకు స్వర రచన చేశారు. ఆకాశవాణి అసంఖ్యాకంగా ప్రసారం చేసే దేశ భక్తి గీతాలలో చాలా వాటికి స్వరకర్తగా, గాయకుడుగా శ్రీ మల్లిక్ వ్యవహరించారు. "జానపదగీతాలకు, దేశభక్తి గీతాలకు తగిన గొంతు మల్లిక్‌ది" - అని పేరు పడినా, మధుర ప్రణయగీతాలను కూడా మృదువుగా ఆయన పాడక పోలేదు. రేడియోలో గాయకుడుగా, సీనియర్ కంపోజర్‌గా ఒక పక్కన ఉద్యోగం చేస్తూనే మరో పక్క తిరుమల తిరుపతి దేవస్థానాలతో సన్నిహిత సంబంధంతో ఉండేవారు. దాదాపు ప్రతి ముఖ్య అన్నమాచార్య ఉత్సవంతోనూ మల్లిక్ సంబంధం ఉండి తీరేది. అలాగే జానపదగేయ ప్రచారంలో కూడా - మద్రాసు, విజయవాడల్లో చిన్నపిల్ల కార్యక్రమాల్లో పాటలు నేర్పించే 'మల్లిక్ మామయ్య' గా ప్రసిద్ధికెక్కారు.

కూచిపూడి యక్షగాన ఫణితిలో దరువులు గానం చేసే తీరు, జతులు చెప్పే ప్రత్యేకత, శ్రీ మల్లిక్‌ను నృత్య రంగంలో కూడా విశిష్టవ్యక్తిగా నిలిపాయి. ఆయన సౌమ్యుడు, హాస్యప్రియుడు, డెబ్బయ్యో యేట కూడా తను పాడే పాట బాగా రావాలనీ, శ్రోతలు ఉర్రూతలూగాలనీ పోటీతో, శ్రద్ధతో ఏ పాటనైనా గానం చేసేవారు. ప్రయాగ నరసింహ శాస్త్రి, బాల మురళి, గోపాలరత్నం, లక్ష్మి, రేడియో భానుమతి, రజని, ఉషశ్రీ వంటి "రేడియోతారల" జాబితాలో ప్రముఖుడు శ్రీ మల్లిక్, ఆయన సినిమారంగంలోకూడా కృషి చేశారు. శ్రీ యుతులు సాలూరు రాజేశ్వరరావు, అశ్వత్థామ, ఘంటసాల, మల్లాది రామకృష్ణ శాస్త్రి, శ్రీశ్రీ వంటి వారితో సన్నిహితంగా పనిచేశారు. కర్నాటక శాస్త్రీయగానం అంటే అది, జానపద బాణీలు, భక్తి, దేశభక్తి... ఒకటికాదు ...పాడదగిన యే రచననీ - తన పరిధిలోకి వచ్చిన దానిని - ఆయన 'పాడను', 'పాడలేను' అనకుండా పాడారు. మల్లిక్ బాణీ అంటూ ఒక దాన్ని ఆయన రేడియో సంగీతానికి కల్పించారు. ఒక కళాశీలికి ఇంతకంటే ఏంకావాలి? ఒకనాటి మల్లికాసౌరభం ఆయన పాటల ద్వారా మనను వెంటాడుతూనే ఉంటుంది. ●

---

భర్త వుంటూండగా భార్య చనిపోతే అది పుణ్యస్త్రీగా మరణించడం అదృష్టమా? అంటే ఆమె చనిపోతే పురుషుడు పునర్వివాహం చేసుకుని కట్నాలు కానుకలు అందుకోడానికా ఈ ఏర్పాటు?

"కానీ నేటి వనితలు విమానం పైలట్లు కూడా అయేరు. త్వరలో ఆర్మీలో చేరి తుపాకులు పట్టుకోబోతున్నారు. ఆమెకు కావలసింది ఆర్థిక స్వాతంత్ర్యం. అంతేకాని కొందరు ఇక్ష్వాకువంశీయులు అనుకుంటున్నట్టు విచ్చలవిడిగా తిరగడం కాదు!

"ఈ ఉత్తరం చూసేక నా మీద దౌర్జన్యానికిగాని దిగితే నీకు సీరపాణి అనే పేరు పోయి 'కటకటాల రుద్రయ్య' అనే నామకరణం జరుగుతుంది జాగర్త!

"మీకూ నాకూ - సారీ! నీకూ నాకూ ఇంతటితో గుడ్‌బై! విడాకుల నోటీసు నీకు త్వరలో అందుతుంది. నీచేత మూడు ముళ్లూ వేయించుకుని, నా భవిష్యత్తుకి ముళ్లబాట వేసుకుని, ఆ ముళ్లని తొలగించుకుంటున్న - ఇంద్రాణి."

సీరపాణి ఈ ఉత్తరం చదివి నిశ్చేష్టుడయేడు! ఎంత చదువు చదువుకున్నా ఇంద్రాణి మూలనున్న ముసలమ్మలాగే పడివుంటుందనుకున్నాడు గాని 'మునలం' అయిపోయి తన బుర్ర మీద దంచుతుందనుకోలేదు!

పరుగు పరుగున ఇంద్రాణి పనిచేస్తున్న ఆఫీసుకెళ్లేడు సాయంత్రం అయిదింటికి.,

"ఇంద్రాణీ! నన్ను క్షమించు. ఇంటికి రా. తల్లి లేకపోతే పిల్లలు తల్లడిల్లి పోతారు. నాన్నా! మమ్మీ ఏదీ అంటే నేను వాళ్లని ఓదార్చలేను. నేను నిన్ను 'ఒసేయ్' అంటే నువ్వు నన్ను 'ఒరేయ్' అను, నేన్నిన్ను నువ్వు అంటే నువ్వు అను నన్ను నువ్వు అను, నువ్వు నన్ను మీరూ అని సంబోధిస్తే నిన్ను మీరూ అని సంబోధిస్తాను. పరస్పరం ఒకర్నొకరం మన్నించుకుంటూ ఇచ్చి పుచ్చుకునే ధోరణిలోనే వుందాం. నీ ఇష్టం వచ్చిన కొత్త చీరలు కట్టుకో నేనేం అడ్డు చెప్పను!" అని బతిమాలేడు.

ఇంద్రాణి తన సహచరుల వేపు చూసింది. వాళ్లు 'ఆయనతో వెళ్లు' అన్నట్లు సంజ్ఞలు చేసేరు. ఇంద్రాణి 'పదండి' అంటూ భర్త వెనకాల నడిచింది. ●